# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 35 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 23, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు22(నమస్తే ఉదయం):** కేటిదొడ్డి మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పొందని రైతుల నుంచి మండల వ్యవసాయాధికారిణి మహాలక్ష్మి దరఖాస్తులు స్వీకరించారు. రుణమాఫీకి అన్ని అర్హతలున్నప్పటికీ సాంకేతిక కారణాలతో మాఫీ కాని రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం స్పెషల్‌డ్రైవ్ చేపట్టింది.



దీనిలో భాగంగా మండల వ్యవసాయాధికారికి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే బాధ్యతను అప్పగించింది. కేటిదొడ్డి మండల పరిధిలోని 23 గ్రామాలకు చెందిన రైతులు రైతు వేదికలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మొత్తం 190 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిలో నో డేటా పౌండ్ 97, ఆధార్, రుణబ్యాంకు ఖాతాలోని పేరులో తేడా 18, పట్టాపాసు పుస్తకం లేదు 5, బ్యాంకుఖాతాల క్లోజ్ 4, భూసమస్యలు 35, ఇతర సమస్యలపై 30 దరఖాస్తులు అందాయి.




# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

- అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ
- ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో సిఎం రేవంత్
- బిఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన
- అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయట పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా,



## తెలంగాణ స్టేట్‌ను పదేళ్లుగా ఎస్టేట్‌గా దోచుకున్నారు

- రైతులు లేని ధర్నాలు నిర్వహించిన బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** అధికారం లేకుండా బీఆర్ఎస్ పెద్దలు ఉండలేక పోతున్నారని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత పదేళ్లుగా తెలంగాణ స్టేట్‌ను వాళ్ల ఎస్టేట్‌గా భావించారని ఆయన

మిగతా.. 2లో



## రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

- బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పత్రికలో కథనం చదివా
- కావాలంటే దానిని చూపించడానికి సిద్ధం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో

మిగతా.. 2లో



### రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్

# జాక్వెలిన్ హ్యూ భేటీ

**సిఎంను కలిసిన యూనిసెఫ్ ప్రతినిధి**

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ గురువారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడిని అందించే కొత్త వంగడాలపై పరిశోధనలు చేపట్టాలని ఈ సందర్భంగా డీజీ డాక్టర్ జాక్వెలిన్ హ్యూకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఇక్రిశాట్‌ను ఓ సారి సందర్శించాలంటూ జాక్వెలిన్ చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరలో ఇక్రిశాట్‌ను సందర్శిస్తానని డీజీ డాక్టర్ జాక్వెలిన్‌కు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను సచివాలయంలో యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ జెలెలమ్ బి. టఫెస్సే మర్యాదపూర్వకంగా కలిశారు.

### తెలంగాణలో గ్రూప్-2

# పరీక్షలకు కొత్త షెడ్యూల్

- డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు శుభవార్త

- జనవరి నుండి సన్న బియ్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, (నమస్తే ఉదయం):** తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడిం చారు. అంత్యోదయ కార్డులను పెంచే విషయాన్ని పరిశీలిం చాలని అధికారులను ఆదేశించారు. రేషన్ డీలర్లు పిడిఎఫ్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే రేషన్ డీలర్ రద్దుతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని రేషన్ దుకాణాలలో సబ్సిడీపై గోధుమలు పంపిణీ చేస్తామన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశిం చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1,629 రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కువ0ార్ రెడ్డి కోరారు.



## పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

**యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు**

**పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ**

**వార్సా,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం

మిగతా.. 2లో




## రైతు రుణమాఫీ కోసం

# బీఆర్ఎస్ పోరు బాట

- రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు
- గ్రామాల్లోకి రండి.. రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది
- చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

**హైదరాబాద్,ఆగస్ట్23(నమస్తే ఉదయం):** రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ

మిగతా.. 2లో



## గద్దర్ అవార్డ్స్ కమిటీ ఏర్పాటు

- ఛైర్మన్‌గా దర్శకుడు నర్సింగరావు

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** కళాకారులకు ప్రభుత్వం తరపున లభించే పురస్కారమైన నంది అవార్డ్స్ స్థానంలో గద్దర్ అవార్డ్స్ ఇవ్వడానికి నిర్ణయించిన ప్రభుత్వం కమిటీని నియమించింది. కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పక్కన పెట్టేయగా.. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అదే పురస్కారాన్ని పేరు మార్చి 'గద్దర్ అవార్డ్స్'పేరిట

మిగతా.. 2లో



### కాంగ్రెస్ రాగానే

# అన్నీ సమస్యలే

- బిఆర్ఎస్ హయాంలో రైతులకు సమస్యలు లేవు
- రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదు
- పాలమూరులో శ్రీనివాసగౌడ్, వనపర్తిలో నిరంజన్ ధర్నా

**మహబూబ్‌నగర్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకి సకాలంలో రుణమాఫీ, రైతు బంధు, విత్తనాలు అదజేశాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ

మిగతా.. 2లో

## గద్దర్ అవార్డ్స్ కమిటీ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై కళాకారులకు ఇవ్వబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటన వచ్చిన తర్వాత టాలీవుడ్ నుంచి సరైన స్పందన రాలేదు. మెగాస్టార్ చిరంజీవితో పాటు ఒకరిద్దరు తప్ప ఎవరూ స్పందించలేదు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తంగా చేయగా.. వెంటనే మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. టాలీవుడ్ తరపున ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. చిరంజీవి కోరిక మేరకు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఈ విషయంపై స్పందిస్తూ.. అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఆ అవార్డ్స్ విధివిధానాలపై ఎలా ముందుకు వెళ్లాలనేది ఆలోచిస్తున్నామని టాలీవుడ్ తరపున రేవంత్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల విషయమై.. ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఎవరెవరు ఉన్నారనేది కూడా అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఈ కమిటీ.. గద్దర్ అవార్డుల లోగో, విధి విధానాలు, నియమ నిబంధనలను రెడీ చేయనుంది. ఈ అవార్డుల కమిటీకీ ఛైర్మన్‌గా బి.నర్సింగరావు, వైస్ ఛైర్మన్‌గా దిల్ రాజు ఉండగా.. కమిటీ సలహాదారులుగా కె. రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భరద్వాజ, అల్లు అరవింద్, గుమ్మడి వెన్నెల, తనికెళ్ల భరణి, డి.సురేష్ బాబు, చంద్రబోస్, నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణు వంటివారిని సెలక్ట్ చేశారు. వీరంతా కలిసి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న గద్దర్ అవార్డ్స్‌పై కూలంకషంగా చర్చించి.. తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే.. త్వరలోనే 'గద్దర్ అవార్డ్స్'కు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ రాగానే అన్నీ సమస్యలే

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని తెలంగాణ కూడలిలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలని మరిచిందన్నారు.

ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద వోట్లు పెట్టి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం రకరకాల ఆంక్షలు పెడుతూ కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసారని తెలిపారు. రుణమాఫీ కాలేదని.. రైతు బంధు రాలేదని.. కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బ్యాంకుల వద్ద రైతులు ఆందోళన చేస్తుంటే తిన్నది అరుగాక చేస్తున్నారని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడుతున్నారని అనడం వారి అహంకారానికి నిదర్శమన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన చేస్తుంటే రాజకీయ దీక్షలు అంటున్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను వెన్నక్కి తీసుకుపోయే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. రుణమాఫీతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు, చేసిన మాఫీకి, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతన లేదని మండిపడ్డారు. కేసీఆర్‌ను నమ్మినంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు. కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రైతులే రుణమాఫీ మాట మారుస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు మెడలు వంచుతారన్నారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

(మొదటి పేజీ తరువాయి)

లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

## రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది


(మొదటి పేజీ తరువాయి)

వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిట్జ్ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు? రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదానీతో ఒప్పందాలు చేసుకుంటారు. కానీ వాళ్ళ పార్టీ నేతలు మాత్రం అదానీ వ్యాపారాన్ని ప్రశ్నిస్తారు. మా తమ్ముడు దందా చేయొద్దా అని సీఎం రేవంత్ అంటున్నారు. ముందు దందా అని దేన్ని అంటారో సీఎం తెలుసుకోవాలి. అక్రమ పనులను దందా అంటారు. బాంబే రెడ్ లైట్ ఏరియాకి వెళ్తే దందా అంటే ఏంటో చెప్తారు. ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా మాట్లాడిన బీఆర్ఎస్‌కు ఏ గతి పట్టిందో, కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని రఘునందన్ విమర్శించారు.

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్మోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫీ కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ.26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా






కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టాగంట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు.

కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

# తెలంగాణ స్టేట్‌ను పదేళ్లుగా ఎస్టేట్‌గా దోచుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

వ్యంగ్యంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అమలు చేసిన రైతు రుణ మాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యతిరేక ప్రచారంపై పొన్నం ప్రభాకర్ గురువారం హైదరాబాద్‌లో స్పందించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రైతు ధర్నాలు కాస్త కార్యకర్తల ధర్నాలుగా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

అందుకే బీఆర్ఎస్ చేపట్టిన ధర్నాల్లో రైతులు ఎవరు పాల్గొన లేదన్నారు. అసలు ప్రతిపక్ష పార్టీ ఉనికి కోసమే ధర్నాలు చేపట్టిందంటూ బిఆర్ఎస్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బీఆర్ఎస్ చేపట్టిన ధర్నాలకు ప్రజల నుంచి స్పందనే లేదన్నారు. అందుకే ఒక్క రోజు చేసి ఢిల్లీకి ప్రయాణమవుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం మీద రైతులు విశ్వాసం ఉంచారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ట్రాప్‌లో ఎవరు పడవద్దంటూ ఈ సందర్భంగా రైతులకు మంత్రి పొన్నం సూచించారు.

అయినా బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో రైతులు లేరన్నారు. బీజేపీ, బిఆర్ఎస్‌లు ఒకే ట్యూన్ వినిపిస్తున్నాయని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. 2018, డిసెంబర్ 12 నుంచి 2023, డిసెంబర్ 9వ తేదీ తర్వాత తీసుకున్న వారికి మాత్రమే రుణమాఫీ కాలేదని మంత్రి పొన్నం సోదాహరణగా వివరించారు. ఇంకా ఎక్కడైనా సాంకేతిక కారణాలు, ఆధార్ కార్డులో పేర్లు తప్పులు లాంటివి ఏమైనా ఉంటే మండల వ్యవసాయాధికారులకు పిర్యాదు చేయవచ్చునని రైతులకు మంత్రి పొన్నం సూచించారు. దర్నాలు చేసేది ఇక్కడ కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్న అదానీ, మోదీలపై చేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలకు మంత్రి పొన్నం సూచించారు.

గత ప్రభుత్వ హయాంలో రుణ మాఫీ కాని రైతులు.. బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా ఏ ముఖం పెట్టుకుని డ్రామాలాడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించాలంటూ రైతన్నలకు మంత్రి పొన్నం సూచించారు.

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

(మొదటి పేజీ తరువాయి)

అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్ట మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డిపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి.

రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్దాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్దాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల పరస్పర రాళ్ళ దాడి

**తిరుమలగిరిలో ఉద్రికత్త పరిస్థితి**

**ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు**

సూర్యాపేట,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం): తిరుమలగిరిలో ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాళ్ళ డాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. రుణమాఫీపై బీఆర్ఎస్ ధర్నా చేస్తుండగా.. వారికి కౌంటర్‌గా సీఎం ఫ్లెక్సీకి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారు. మాట మాట పెరగడంతో ఇరు పార్టీ నేతలు దాడికి దిగారు. ఈ దాడితో పోలీసులు అప్రమత్తమయ్యారు. దాడులకు పాల్పడిన వారిని అక్కడి నుంచి చెదర గొట్టారు.

మరికొందరిని అదుపులో తీసుకున్నారు. అయితే ఈ నేపథ్యంలో తమ పార్టీ నేతలను పరా మర్శించేందుకు జగదీష్ రెడ్డి బయలుదేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు సూర్యాపేట జిల్లాలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని అడ్డుకున్నారు. తిరుమలగిరికి వెళ్లొద్దని జగదీష్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. శాంతి భద్రతల సమస్య వస్తుందని జగదీష్ రెడ్డికి పోలీసుల విజ్ఞప్తి చేశారు. పోలీసుల సమక్షంలోనే తమ పార్టీ కార్య కర్తలపై దాడి జరిగిందనీ జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరుగు తుంటే ఏం చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో ధర్నాలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న తిరుమలగిరి బీఆర్ఎస్ శిబిరం పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నామన్నారు. రేవంత్ డైరెక్షన్ లోనే బీఆర్ఎస్‌పై దాడులు జరుగుతున్నాయని ఆరోపిం చారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. హామీల అమలు విఫలం కప్పిపుచ్చుకునేందుకే దాడులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసాలు బయట పడకుండా ఉండేందుకు హింసను ప్రేరేపి స్తున్నారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాన్ని కూల్చివేశారు. కాంగ్రెసుతో కలిసి పోలీసులు పనిచేస్తి న్నట్లుగా ఉందన్నారు. రుణ మాఫీపై ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన లేదన్నారు. చెయ్యని రుణమాఫీకి కాంగ్రెస్ ప్రచారాలతో దంబాచారాలకు పోతుంద న్నారు. రుణమాఫీపై రైతులు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. స్వయానా మంత్రులే పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని చెబుతున్నారని తెలిపారు. దాడులు చేసి రెచ్చగట్టాలని చూస్తున్నార న్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల కోసం అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతాం గానికి న్యాయం జరిగే వరకు ఎన్ని దాడులు చేసినా మా పోరాటం ఆగదన్నారు.

## బిఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక సంక్షోభం

**కాంగ్రెస్ అందులోంచి బయటపడలేకపోతోంది**

**సిపిఐ కార్యదర్శి కూనంనేని వెల్లడి**

హనుమకొండ,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం): బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ.. చైతన్య వంతంగా పార్టీని బలోపేతం చేయడానికి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 25 నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని అన్నారు.



# ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి

**సిఎం రేవంత్‌ను కోరిన మందకృష్ణ మాదిగ**

హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం): తెలంగానలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. సుప్రీం తీర్పు వచ్చిన దరిమిలా సిఎం గతంలోనే హామీ ఇచ్చినందున తోణం ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిసారు. మందకృష్ణతో పాటు ముఖ్యమంత్రిని మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మాజీ ఎంపీ పసునూరి దయాకర్, తదితరులు ఉన్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి సిఎం సానుకూలత వ్యక్తం చేశారు.



## రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా వల్లకాటి రాజ్ కుమార్...

**కూకట్‌పల్లి, ఆగస్టు 22 (నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన వల్లకాటి రాజ్ కుమార్ ను గురువారం తన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం, కూకట్ పల్లి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోముల ఆంజనేయులు నేత, జిల్లా గణేష్ నేత, శ్రీరాముల వెంకట కుమార్ నేత (డాన్ వెంకట్ ), బూర చిరంజీవి నేత, మక్యం నవీన్ నేత, డాక్టర్ వంగరి విష్ణు నేత, సూపల ఆంజనేయులు నేత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్టులపై దాడి అమానుష చర్య..

### మహిళా కమిషన్ జోక్యం చేసుకొని జర్నలిస్టులకు న్యాయం చేయాలి

**రాజేంద్రనగర్, ఆగస్టు 22 (నమస్తే ఉదయం):**
రుణమాఫీపై రైతుల అభిప్రాయాలను తెలుసుకుని ప్రజలకు తెలియజేయడానికి కొండారెడ్డిపల్లెకు వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరిత,విజయారెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని రాజేంద్రనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,జాలిగం చిత్తారి,పి.శ్రీనివాసులు విమర్శించారు. ఈ చర్యతను తీవ్రంగా



ఖండిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండానే బుకాయిస్తున్నారని మండిపడ్డారు.31వేల కోట్ల రుణమాఫీని 17వేల కోట్లకు తగ్గించి..రైతులకు దగా చేసిందని అన్నారు.ప్రభుత్వ చర్యను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నిరసనలు తెలుపుతుంటే ప్రతిదాడులు చేస్తూ ప్రశ్నించే గొంతుకలను పోలీస్‌ల ద్వారా నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ(ఇందిరమ్మ రాజ్యం)రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు.

మహిళలపై జరిగిన దాడులపై మహిళా కమిషన్ స్పందించక పోవడం అన్యాయమని కోలన్ సుభాష్ రెడ్డి అన్నారు.వెంటనే సరిత,విజయారెడ్డిలపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి.. జర్నలిస్ట్‌లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలన జనరంజన, ప్రజాపాలన అని ప్రచారం చేస్తున్న మేధావులు..రాష్ట్రంలో అన్ని వర్గాల హక్కులు ప్రభుత్వం హరిస్తుంటే నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.

కత్తి కన్నా కలం గొప్పదని,తెలియదేమో రేవంత్ రెడ్డికి ఈ విషయంలో మహిళా కమిషన్ జోక్యం చేసుకొని జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.గా డాక్టర్ జె సంధ్యా కిరణ్ మయి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు22(నమస్తే ఉదయం):**
జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గా డాక్టర్ జె సంధ్య కిరణ్ మయి నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప కి డాక్టర్ జె సంధ్య కిరణమై కి నియామక ఉత్తర్వులు



అందజేయడంతో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప , ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు , జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు... సందర్భంగా మాట్లాడుతూ ...జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని అందరి సమన్వయంతో చేసుకొని ప్రోగ్రాంలో యందు ముందుకు తీసుకొని పోయే విధంగా కృషి చేస్తానని తెలిపారు..



బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావును కలసిన మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్. చిత్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, తదితరులు

- రాజేంద్రనగర్, నమస్తే ఉదయం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## రైతుల గురించి బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు

### రైతు రుణమాఫీపై రాజకీయాలు తగవు

**కొత్తకోట, ఆగస్టు 22 (నమస్తే ఉదయం):**
రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పూర్తి చేసిన ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేయడానికి ప్రతిపక్షాలకు తగవు అని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జె,బోయేజ్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులను తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రూ.2 లక్షల్లోపు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించిన ప్రకారం అర్హులందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలో కనివిని ఎరగని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే జీర్ణించుకొని ప్రతిపక్షాల నాయకులు పదేండ్లు రైతుల గురించి పట్టించుకోకుండా ఈరోజు బి ఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్దాలతో ధర్నాలు చేయడం సిగ్గు చేటు అధికారం పోయిందని ప్రతిపక్ష పార్టీల నేతలు సోయి లేకుండా ఇవాళ ధర్నాలతో రైతుల పేరు చెప్పి దొంగ జపం చేస్తున్నారా అని చెప్పారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రుణమాఫీ చేస్తామని చెప్పుకుంటూ ఎన్నికల ముందు ఒక లక్ష చేస్తామని చివరకు వారు బూటకపు మాటలతో రాష్ట్రంలో విలువైన భూములను తాకట్టుపెట్టి మోసం చేసి వారు చేసిన మాఫీ వడ్డీలకే సరిపోయిందని దీనికి ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని అన్నారు.

రుణమాఫీలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బ్యాంకుల తప్పిదాలు, సంకేతిక కారణాలవలనే రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి అందరికీ రుణమాఫీ అయ్యేదాకా ఈ ప్రక్రియ కొనసాగుతూ అర్హులైన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

అప్పులు చేసి పంట సాగు చేసి నష్టపోతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ అమలుచేసి ఇప్పటికే సుమారు రూ.18 వేల కోట్ల మాపితో 22 లక్షల రైతు కుటుంబాలు అప్పుల ఊబి నుంచి ప్రభుత్వం బయటపడేసిందని మాఫీ కానీ వాటిపైన దృష్టి పెడుతున్న ప్రభుత్వాన్నిస్వాగతించవలసిన అవసరం ఉందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిపి రాములు, JM.మిషేక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, ముస్తఫా,ముంత సాయిలు యాదవ్, రమేష్, సాయి కుమార్ యాదవ్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన విద్యుత్ డి ఈ

### ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు 18వేలు లంచం డిమాండ్

**సరూర్ నగర్,ఆగస్టు22(నమస్తే ఉదయం):**
ఏసీబీ వలలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్నగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో టి రామ్ మోహన్ డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) గా పనిచేస్తున్నాడు. ఓ వెంచర్ లొ ఉన్న 63 కెవి విద్యుత్ సబ్‌ష్టేషన్ అర్చుటానికి, కొత్తగా 11 కె.వి లైన్ వేయడానికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఈ పని కోసం రామ్మోహన్ 18 వేల రూపాయలను లంచం డిమాండ్



చేయడంతో సదర్ వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు బాధిత వ్యక్తికి ఏసీబీ అధికారులు కెమికల్ తో కూడిన నగదును అందజేయడంతో సదర్ వ్యక్తి డి ఈ రామ్మోహన్ కు ఇస్తుండగా తీసుకోవడంతో పట్టుకున్నారు. మేరకు రామ్మోహన్ నాయుడు పై అవినీతి నిరోధక శాఖ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశారు.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ ఋణ మాఫీ చేయాలి

### మాజీ జడ్పీటీసీ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామలహనుమంతు నాయుడు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు22(నమస్తే ఉదయం):**
ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ నాయకులు రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు మాట్లాడుతూ...

ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. రుణమాఫీతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండ మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు, చేసిన మాఫీకి, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతన లేదని మండిపడ్డారు. రైతులే రుణమాఫీ మాట మారుస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు మెడలు వంచుతారన్నారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 40శాతం మంది రైతన్నలకు కూడా రుణ మాఫీ చేయలేదని, సిఎం రేవంత్ రుణ మాఫీ పూర్తయిందని చెబుతుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారు అని ఆరోపించారు. ఈ దగా ప్రభుత్వంలో అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్రప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలి అని



కలెక్టరేట్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా

అన్నారు. రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోవినతిపత్రాన్ని సమర్పించారు.

అంతక ముందు తెలంగాణ తల్లిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,కురువ విజయ్ కుమార్, పటేల్ జనార్దన్ రెడ్డి,ఎన్.జయరాం రెడ్డి, గుమ్మ గోవర్ధన్,టవర్ ముక్బాల్,బీచ్పల్లి ముని,రంగు మద్దిలేటి, శ్రీనివాస్,మల్లికార్జున్,వినోద్,బాసు గోపాల్,సత్యారెడ్డి, తిమ్మప్ప గౌడ్,బాసు బొజ్జయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి

### - మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి

**కొత్తకోట,ఆగస్టు 22( నమస్తే ఉదయం):**
విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులతో పాటు గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు .గురువారం స్వర్గీయ వెంకట రంగా రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో 110, మంది విద్యార్థులకు సాక్స్ లు,బూట్లు, మాజి రాజ్యసభ సభ్యులు శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి తోపాటు కుటుంభ సభ్యుల చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా రావుల చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను సమ కూర్చుటకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. తాను కూడా చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థినని ఇక్కడ చదువు కొని లాయర్ అయ్యానని అదేవిధంగా ఎమ్మెల్యే, ఎంపీని అయ్యానని చెప్పారు. మీరు మా అందరికీ భావి తరానికి వారసులు కావున మీరు శ్రద్ధగా చదువుకోవాలని కోరుతున్నానన్నారు.

అనంతరం విద్యార్థులకు రావుల వారి కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సోదరుడు మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,సోదరి విజయమ్మ, కిరణ్ రెడ్డి. పి శంకర్ గౌడ్,సాహితి,కళావేదిక,అధ్యక్షులు H బాలస్వామి, సి శ్రీ వర్ధన్ రెడ్డి, A.స్వామి కాంప్లెక్స్ HM శ్రీమతి నిర్మల, పాఠశాల HM శ్రీ విజయ్‌కుమార్, మరియు పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్న రావుల కుటుంబ సభ్యులు



# ఆ గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు22(నమస్తే ఉదయం):**
రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ప్రవాహం రహదారులపై చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి ధరూర్ మండలంలోని నీళ్లహళ్లి, పాతాపాలెం గ్రామాల మధ్య ప్రవహించే వాగు మంగళవారం కురిసిన భారీ వర్షానికి పొంగి ప్రవహించింది. ఈ నేపథ్యంలో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి ధరూర్ మండలం ఉప్పేరు నుంచి పాతపాలెం, వెంకటాపురం గ్రామాలకు నీళ్లహళ్లి వాగు మీదుగా రాకపోకల సాగిస్తుంటారు. గత సంవత్సరం నీళ్లహళ్లి వాగు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పనులు నత్తనడక సాగడంతో బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాలేదు. తాత్కాలికంగా పక్కన ఏర్పాటు చేసిన రోడ్డు మీద వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు పొంగిపొర్లడంతో మట్టి రోడ్డు తెగిపోయింది.

దీంతో సుమారు అయిదారు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చుట్టుపక్కల గ్రామాలకు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలకు, ఇతర అవసరాల నిమిత్తం వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను ముమ్మరం చేయండి...

**కూకట్‌పల్లి జనసేన కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 22 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో 5వ ఫేజ్ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్ మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గంలలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు



చేయించిన వాలంటరీలకు శాలువాలతో సన్మానం చేశారు.
ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు 10 లక్షలు జరిగిన సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అత్యధిక సభ్యత్వాలు పూర్తిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ సిద్ధాంతాలను అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించి, సభ్యత్వాలను పార్టీ సభ్యులకు ఇచ్చే బీమా భరోసా మరియు రాబోయే రోజులలో పార్టీ భవిష్యత్తును గురించి వివరించి సభ్యులను నమోదు చేయించిన వాలంటరీలందరికి అభినందనలు తెలిపారు. జన సైనికులు మరియు వీర మహిళలందరూ సమిష్టిగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీని రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):**
శంషాబాద్ పరిధిలోని ఐరా కన్వెన్షన్ లో గురువారం జరిగిన వివాహ మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు మనోజ్ యాదవ్. వివాహం లక్ష్మీతో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఇవాళ మహోత్సవానికి వేలాదిమంది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు గణేష్ గుప్తా. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్, నీరటి రాజు ముదిరాజ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. పిల్లన గ్రోయిల సంజయ్ యాదవ్. జగన్ గౌడ్ నీళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలి

## తెలంగాణ ప్రభుత్వ టీ వర్క్స్ సీఈవో జోగేశ్వర్ తనికెళ్ల

**శంషాబాద్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం):**
పరిశ్రమలు స్థాపించాలనే ఆలోచనతో ఉన్న విద్యార్థులు తమ ఆలోచనలు కార్యరూపం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ టీ వర్క్స్ సీఈవో జోగేందర్ తనికెళ్ళ సూచించారు. శంషాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగే టీ సమ్మెట్ ను గురువారం ఆయన ప్రారంభించారు.సీఈఓ పద్మిని. వర్ధమాన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్ర. రాహుల్ రావు వెన్నెపల్లి. చరణ్ లక్కరాజులతో కలిసి జ్యోతి ప్రయోగం చేసి సమ్మెట్ ను ప్రారంభించారు. గురువారం శుక్రవారం రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మెట్‌ను జోగేందర్ మాట్లాడుతూ పరిశ్రమలను స్థాపించడం అంటే ఒకేసారి వందలాదిమంది కార్మికులతో ఏర్పాటు చేయడం కాదని తమ ఆలోచనలకు అనుగుణంగా ముగ్గురు నలుగురు కలిసి ప్రాథమిక స్థాయిలో పరిశ్రమను ఏర్పాటు చేసి అంచలంచల్గా ఎదిగేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి




ప్రభుత్వం పలు పథకాలను రూపొందించిందని వాటిని ఆసరాగా చేసుకొని ఆచలంచలుగా ఎదగాలని జోగేందర్ సూచించారు. విద్యార్థులు తమ ఆలోచనలకు కార్యరూపం ఇస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో సీఈవో పద్మిని తోపాటు అనుపమ్ పాండే. డాక్టర్ నందితా సేథి. తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడ్డది

◆ **మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**

**జనగామ, ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయటపడ్డది... అసెంబ్లీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేస్తామని, రైతులు వెంటనే వెళ్లి రెండు లక్షల రుణం తెచ్చుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మాఫీ చేస్తామని అన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జనగామ నియోజకవర్గంలో రైతు ధర్నాలో పాల్గొన్న మాట్లాడారు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తామన్నాడు. ఏమైంది రుణమాఫీ అని అడిగితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉందని అన్నాడు. జనం నమ్మేటట్టు లేరని, జనగామకొచ్చి కొమర వెల్లి మల్లన్న మీద ఒట్టు పెట్టిండు. అన్ని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టులోపు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నేను రాజీనామా చేస్తానని ప్రకటించాను. రుణమాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలని అడిగాను. రుణమాఫీ చేస్తానని చెప్పిండు కానీ రుణమాఫీ చేసిండా? రేవంత్ రెడ్డి ఖమ్మం సభలో పూర్తి రుణమాఫీ చేశానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి.. ఏ ఊరికొస్తావో చెప్పు, ఏ మండలానికి వస్తావో చెప్పు.

ఎక్కడైనా 100% రుణమాఫీ అయిందా లేదా అని అడుగుదాం. అంత ఎందుకు రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. నిన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 49 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉంది కానీ 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఒప్పుకున్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రూ.7,000 కోట్ల రుణమాఫీ జరిగిందని బ్యాంకర్ల సమావేశంలో అన్నారు. ఎవరి మాట నమ్మాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ముఖ్యమంత్రి రైతులనే కాదు, దేవుళ్లను కూడా మోసం చేసి, దైవ ద్రోహానికి పాల్పడ్డాడు. పాలకులు దైవ ద్రోహం చేస్తే, ప్రజల మీద, రాష్ట్రం మీద దేవుడు కోపానికి వస్తాడు అని, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లి, తెలంగాణ ప్రజలను కాపాడండి అని పూజలు చేశాం... రుణమాఫీ విషయంలో



దేవుడిపై ఒట్టు పెట్టి ప్రజలను మోసం చేశానని తప్పు ఒప్పుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాప పరిహారం చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయపడే ప్రసక్తే లేదు. ఇది ఉద్యమాల గడ్డ. ఉద్యమాలు, పోరాటాలు మాకు కొత్త కాదు.

రైతులకు పూర్తి రుణమాఫీ చేసేదాకా ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం, రైతులకు అండగా నిలుస్తాం. కేసీఆర్ వ్యవసాయ స్థిరీకరణ చేశారు. 11 విడతల్లో 70 వేల కోట్లు రైతు బంధు ఇచ్చారు కేసీఆర్. రైతుని రాజుని చేసింది కేసీఆర్. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వరికి బోనస్ ఇస్తానని చెప్పి, ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చెప్పి రైతులను మోసం చేశారు. రైతులనే కాదు, అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. జాబ్ క్యాలెండర్ తెస్తామని, రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో చర్చ పెట్టకుండా పారిపోయింది ప్రభుత్వం. 4000 పింఛన్ బోగస్, తులం బంగారం బోగస్, మహి ళలకు 2500 బోగస్. ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది ఈ ప్రభుత్వం. బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా ప్రభుత్వం, పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేపై దాడి చేసే ప్రయత్నం జరిగింది. మా కార్య కర్తలను ఎక్కడ ఇబ్బంది పెట్టినా, భవిష్యత్తులో మూల్యం చెల్లించకతప్పదు. పోలీస్ అధికారులు జాగ్రత్త.

తెలంగాణ ఉద్యమంలో కూడా ఇంతటి అణిచివేత చూడలేదు, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర అణిచివేతకు గురిచేస్తుందని ఆరోపించారు.

# రుణమాఫీతో మతి భ్రమించిన బిఆర్ఎస్ నేతలు

**పంచాయతీ ఎన్నికల్లో వారికి బుద్ది చెప్పడం ఖాయం**

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**యాదాద్రి,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):**
రైతులకు రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చూసి బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారం ఇలాగే కొనసాగితే... రేపు వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి అయితే ఉండదన్నారు. ఆ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి గుండు సున్నా ఫలితాలే వస్తాయని బీర్ల ఐలయ్య జోస్యం చెప్పారు. మా ఇంటి ఇలవేల్పు యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ముసుగులో ప్రజలను మోసం చేసిన వారు.. యాదాద్రికి వచ్చినందుకే ఐదు ట్యాంకులతో శుద్ధి చేస్తున్నామని వివరించారు. గురువారం యాదాద్రిలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పావలా చొప్పున నాలుగు సార్లు రైతు రుణ మాఫీ చేసి.. రూ.8500 కోట్ల మేర రైతులకు ఎగనామం పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులను బీఆర్ఎస్ నేతలు ఏ మాత్రం పట్టించుకో లేదన్నారు. అంతేకాదు.. రైతుల పేరుతో రాజకీయానికి సైతం తెర తీశారంటూ ఆ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం మిత్తి కడుతుందని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో రైతుల కోసం 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ చేశారని వివరించారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేసినందుకే ప్రజలు.. ఇంటికి పరమితం చేసిన విషయాన్ని మరవ వద్దంటూ బీఆర్ఎస్ నేతలకు బీర్ల ఐలయ్ హితవు పలికారు.

# ఎన్నికల ప్రచారంలో ఆర్ఎస్ఎస్‌పై వ్యాఖ్యలు

**సిఎం రేవంత్‌కు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):**
తెలంగాణ హైకోర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. లోక్ సభ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో భారతీయ జనతా పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలకు ఈ నోటీసులు ఇచ్చారు.దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్లను ఎత్తేసేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని నాడన్నారు. అంతేకాక 1925 నాటికల్లా దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు ఆర్ఎస్ఎస్ ప్రతిన



బూనిందన్నారు. ఆ కుట్రలో భాగంగానే దేశాన్ని హిందూ దేశంగా మార్చబోతున్నారని అన్నారు. బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.ఈ వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. అయితే కింది కోర్టులు పదేపదే వాయిదా వేస్తుండడంతో వెంకటేశ్వర్లు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు నాంపల్లి కోర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

# నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ

**అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలి**

**ఏప్రిల్ కల్లా భూసేకరణ పూర్తి**

**అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):**
నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలలో అడ్డు కాకూడదని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎప్రిల్ మాసంతానికి భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి,శాసనసభ్యులు కుందూరు జయదీర్ రెడ్డి ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలతో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,చీఫ్ ఇంజినీర్లు అజయ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయమై రైతులతో త్వరితగతిన సంప్రదింపులు జరిపి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే సమ యంలో అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయమై ఆయన ప్రస్తావిస్తూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలము వెంటనే పూర్తి చేయాలన్నారు. ఒడింగ్‌లో ఉన్న 23 కోట్ల విద్యుత్ బకాయిలతో పాటు పెరిగిన విద్యుత్ బకాయిల ప్రతిపాదనలు తక్షణమే పంపాలని ఆయన అధికారులకు చెప్పారు. అదే విదంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్ డ్యామ్ లకు తక్షణమే టెండర్ల పక్రియ పూర్తి చేయాలన్నారు.ఏ.యం.ఆర్.పి పరిధిలోని లో లెవల్ కెనాల్ లో జంగిల్ కటింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆయన చెప్పారు. దాంతో పాటుగానే యన్.యస్.పి కెనాల్ పరిధిలో ఉన్న మరమ్మతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




# స్పోర్ట్స్ అథారిటీ లోగోను ఆవిష్కరించిన సిఎం

**హైదరాబాద్,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో సిఎం రేవంత్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, కమిషన్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వామీ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు

**యాదాద్రిలో పూజలు చేసిన హరీష్ రావు**

**యాదగిరిగుట్ట,ఆగస్ట్ 22(నమస్తే ఉదయం):** యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామివారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో ఆయన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట ఇచ్చి తప్పినందుకు పరిహార పూజలు చేశారు. రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 'స్వామీ.. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని' వేడుకున్నానన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆలేరు బయల్దేరారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733